ప్రజాశక్తి
మంగళవారం 13 డిసెంబర్ 2022 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



చికిత్స పొందుతున్న రైతు వెంకట్రావును పరామర్శిస్తున్న వ్యవసాయాధికారులు

## 'మాండూస్' దెబ్బకు
# అన్నదాత ఆత్మహత్యాయత్నం

- 13 ఎకరాల్లో నీటమునిగిన వరి
- అప్పులు ఎలా తీర్చాలో అర్ధంకాక పురుగుమందు తాగిన రైతు

**ప్రజాశక్తి-టంగుటూరు**

మాండూస్ తుపాను పంటలన్నీ ముంచేసింది. ముఖ్యంగా వరి పంటను నాశనం చేసింది. భారీ వర్షాల కారణంగా వరి పంట మొత్తం దెబ్బతినడంతో.. అప్పులెలా తీర్చాలో అర్ధంకాక ఓ రైతు ఆత్మహత్యకు యత్నించిన ఘటన టంగుటూరు మండలం, వాసేపల్లిపాడులో ఆదివారం రాత్రి జరిగింది. మండలంలోని వాసేపల్లిపాడు గ్రామానికి చెందిన దూడల వెంకట్రావు 13 ఎకరాలలో వరి పైరును సాగు చేశాడు. తన సొంత పొలం 3 ఎకరాలు కాగా మరో 10 ఎకరాలను కౌలుకు తీసుకొని వరి వేశారు. మాండూస్ తుపాను ప్రభావంతో మూడు రోజులుగా వర్షపు నీరు వెంకట్రావు వరి పైరును కూడా ముంచేసింది. రోజురోజుకూ వరి చేలోకి వర్షపు నీరు ఎక్కువవుతుందే తప్ప తగ్గుముఖం పట్టడం లేదు. నీటిని బయటకు పంపేందుకు వెంకట్రావు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వరి సాగు పెట్టుబడి కోసం రూ.15 లక్షల దాకా అప్పులు చేశాడు. అప్పులు తీరే దారిలేదని భావించిన వెంకట్రావు ఆదివారం రాత్రి ఇంటికి వెళ్లి.. వరి చేనుకు కొట్టేందుకు ▶ 2లో

# లక్ష ఎకరాలు నీటిలోనే.!

- రైతులకు నష్టం రూ.500 కోట్లకు పైనే..
- మొలకెత్తిన మినుము, బొబ్బర్లు..
- నీటిలో తేలాడుతున్న వరి ఓదెలు, మిర్చి, పొగాకు
- నాలుగో రోజూ వీడని వర్షం



నాగులుప్పలపాడు మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

**వర్షాలకు పంటలన్నీ పోయాయి. జిల్లాలో నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు లక్ష ఎకరాలకు పైగానే పంటలు నీటిలో తేలాడుతున్నాయి. సోమవారం నాడూ వర్షం కురుస్తూనే ఉంది. పంటలు నీటిలో తేలాడుతున్నాయి. తెరపిస్తే కొంత బయటపడతామనుకుంటున్న రైతులకు వర్షం కడగండ్లనే మిగిల్చింది. దాదాపుగా అన్ని రకాల పంటలకు తీవ్రంగానే నష్టం జరిగింది. పంట నష్టం రూ.500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. ఎకరాకు ఎంత తక్కువగా రూ.10 వేలు నష్టం వేసుకున్నా రూ.కోట్లలోనే తేలుతుంది.**

తుపాన్ వల్ల అంచనాలకు అందని నష్టం జరిగింది. వ్యవసాయశాఖ కూడా దీన్ని అంచనా వేస్తుందా? లేదా? అనేదీ చూడాలి. ఏ పంట కూడా సజావుగా చేతికి అందే పరిస్థితి కనిపించడం లేదు. వర్షం వీడితే గానీ ఏ పంట పరిస్థితి ఏమిటో తేలనుంది. ఇప్పటికే కొన్ని పంటలు ఎందుకూ పనికి రాకుండా పోయాయి. మినుము, బొబ్బర్లు మొలకెత్తాయి. కాయలు నుంచి గింజలు ఉబ్బిపోయాయి. ఎందుకూ పనికిరావంటున్నారు. మినుము చాలా చోట్ల కుళ్లిపోయింది. పశ్చిమాన మిర్చితోటలు నీటిలోనే తేలాడుతున్నాయి. మిరపతోటలు ఉరకెత్తిపోతాయంటున్నారు. కల్లాల్లో ఎండబెట్టిన మిర్చి తడిచిపోయింది. వాటిని కాపాడుకునేందుకు పశ్చిమాన రైతులు వాటిపై పరదాలు కప్పారు. వర్షం పెరిగి నీరు కూడా కాయల కిందకు చేరింది. దీంతో నీళ్లలో తేలాడుతున్న కాయలను ఇళ్లలోకి తీసుకుపోయి ఆరబోసుకుంటున్నారు. రంగుమారితే దీనికి ధర ఎంత ఇస్తారనేదీ రైతుల్లో దిగాలుగా ఉంది. 50 వేల ఎకరాల్లో మిర్చికి నష్టం జరిగినట్లు అంచనా. వరి విషయానికి వస్తే ధాన్యం పంటకు ధరల్లేక ఈ ఏడాది సాగుపైనే రైతులు ఆసక్తి చూపలేదు. ఇప్పుడు తీరా చేతికందే దశలో వరి నీట మునిగింది. వరి ఓదెలు తడిచిముద్దయ్యాయి. గింజలు కూడా తడిచిపోయాయి. ధాన్యం కూడా రంగు మారతాయి. పొగాకు విషయానికి వస్తే నెలరోజుల క్రితం వేసిన తోటలు బాగా ఎదుగుతున్నాయి. వర్షం వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. పొగాకు తోటల్లో నీరు చేరింది. కుళ్లిపోతాయి. కొండపి, జరుగుమల్లి, శింగరాయకొండ, టంగుటూరు, నాగులుప్పలపాడు, ▶ 2లో

## ప్రతి రైతునూ ఆదుకుంటాం..
### కలెక్టర్ దినేష్‌కుమార్

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు**

తుపాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని కలెక్టర్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. మాండూస్ తుపాన్ ప్రభావంతో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీవర్షాలకు చేకూరపాడు, ఉప్పుగుండూరు, వినోదరాయుని పాలెం గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను సోమవారం పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని, ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తామని రైతులలో ధైర్యం నింపారు. నష్టం వివరాలను వారంలోగా పంపించాలని అధికారులను ఆదేశించారు. ఇన్‌ఛార్జి తహశీల్దార్ జయలక్ష్మి పాల్గొన్నారు.

# ధాన్యాన్ని తెగనమ్ముకుంటున్నారు..

- ప్రస్తుత వాతావరణానికి ఆరే పరిస్థితి లేకపోవడంతోనే..
- రోడ్డుపైనే వ్యాపారులకు అమ్మేస్తున్న రైతులు
- రైతుభరోసా కేంద్రాలలో నిబంధనలు అడ్డు



రైతులు ధాన్యం అమ్మటంపై వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ విజయకృష్ణన్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

**తుపాన్‌కు ముందు యంత్రాలతో కోసిన ధాన్యంతో, వర్షానికి తడిసి రంగు మారిన ధాన్యాన్ని రైతులు ప్రస్తుతం తెగనమ్ముకుంటున్నారు. ప్రస్తుతం ముసురుకు ఆరే పరిస్థితి లేకపోవడంతో రైతులు వ్యాపారులు చెప్పిన ధరకు అమ్మేస్తున్నారు. రైతుభరోసా కేంద్రాల నిబంధనలతో అక్కడ ప్రస్తుతం అమ్మలేమనే రైతులు ధాన్యాన్ని వ్యాపారులకు అమ్మేస్తున్న పరిస్థితి ఉంది.**

బాపట్ల జిల్లాలో 153 రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అధికారులు ప్రకటించారు. జిల్లాలో 1.40 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా చెప్పారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 130 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 75 కిలోల బస్తా ధాన్యం గ్రేడ్ ఏ రకానికి ప్రభుత్వం రూ 2,060, సాధారణ రకానికి రూ 2,040 మద్దతుధర ప్రకటించింది. వ్యాపారులు ఇదే ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం రూ.1380 వరకు ధరతో కొంటున్నారు. ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనాలంటే తేమ శాతం 17 ఉంటేనే కొంటారు. ఇలా తేమ రావాలంటే రైతులు వరి కోసిన అనంతరం ఐదు రోజులు అన్నా ఆరబెడితే గానీ తేమ శాతం తగ్గదు. రైతులకు తమ ధాన్యాన్ని అన్ని రోజులు ఆరబెట్టుకునే అవకాశం ఉండటం లేదు. మాండోస్ తుపానుకు ముందే కొందరు రైతులు వారం తరువాత కోత కోయాల్సిన వరి పైరును యంత్రాలతో ముందే కోసేశారు. మంచు, ముసురు పట్టి ధాన్యం ఆరే పరిస్థితి లేకపోవడంతో అక్కడిక్కడే రైతులు వ్యాపారులకు అమ్మేస్తున్నారు. రైతుల్లో ఎక్కువ మంది వరి సాగు కోసం వ్యాపారులు, ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానుల వద్ద పెట్టుబడి కోసం రుణం తీసుకుఆన్నరు. పంట చేతికి రావడంతోనే దానిని అమ్మి.. అప్పు తీర్చాల్సి ఉంది. పంట అమ్మగా ఏమైనా మిగిలితే తిరిగి పంట సాగు చేస్తారు. అప్పు తీరితే మళ్లీ వ్యాపారి వద్ద అప్పు చేసి మరో తక్కువ కాలం పంట మినుము, మొక్కజొన్న లాంటివి సాగు చేస్తారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనాలు రైతులకు ఇబ్బందిగా ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం ఎంత చెప్పినా రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మకాలు అనేవి ఆచరణలో సాధ్యపడవని అంటున్నారు. వ్యాపారులకే తెగనమ్ముకుంటున్నారు.

### దళారులకు అమ్మి నష్టపోవద్దు..

రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దని కలెక్టర్ విజయకృష్ణన్ రైతులకు సూచించారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటల పరిశీలనలో భాగంగా ఆమె బాపట్ల జిల్లాలోని కర్లపాలెం మండలం బుద్దాం గ్రామం, చెరుకుపల్లి మండలం కావూరు గ్రామం, పిట్టలవానివారిపాలెం పిట్టువారి పాలెం గ్రామం, కొల్లూరు మండలం రావికంపాడు గ్రామాలలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులుతో కలిసి సోమవారం విస్తతంగా పర్యటించారు. పంట కోసిన తర్వాత పొలంలో తడిచిన ధాన్యాన్ని రైతులు జాతీయ రహదారిపై ఆరబెట్టడంతో ▶ 2లో



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

# పూలే సేవలు చిరస్మరణీయం
### మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. సోమవారం యర్రగొండపాలెంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్‌లో జరిగిన సభలో మంత్రి సురేష్ మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి పూలే అని కొనియాడారు. ఆయన కషి ఫలితంగానే నేడు మహిళలు విద్యారంగంలో రాణిస్తున్నారని చెప్పారు. భారత సామాజిక వ్యవస్థలో కుల వ్యవస్థను ధ్వంసం చేసేందుకు నిర్మాణాత్మక పోరాటం చేసింది జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దళిత స్త్రీలకు చదువు చెప్పడానికి అగ్రవర్ణాల స్త్రీలు ముందుకు రాని పరిస్థితుల్లో తన భార్య సావిత్రీబాయికి చదువు నేర్పి, ఉపాధ్యాయినిగా తీర్చిదిద్ది ఆమెతో దళిత స్త్రీలకు చదువు చెప్పించారని కొనియాడారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ బీసీ సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని తెలిపారు. కేబినెట్ పదవులు వెనుకబడిన వర్గాలకే ఇచ్చారని అభివర్ణించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు 40 నుంచి 50 శాతానికి పైగా సీట్లు ఇచ్చారని గుర్తు చేశారు. బీసీల సాధికారత కోసం ఆయన చేస్తున్న కృషిని అందరూ గుర్తించాలని పిలుపునిచ్చారు. జగన్ లాంటి సీఎం దేశంలో మరొకరు లేరని చెప్పారు. ఇంకా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, పెద్దారవీడు జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి నాయకులు రాచగొర్ల వెంకట పిచ్చయ్య, ఐవి సుబ్బారావు, కందూరి కాశి, నర్రెడ్డి వెంకటరెడ్డి, జబివుల్లా పాల్గొన్నారు.

## లక్ష ఎకరాలు నీటిలోనే.!

(మొదటిపేజీ తరువాయి)

మేదర మెట్ల, మద్దిపాడు తదితర మండలాల్లో పొగాకు తోటలు బాగా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాల్లో వేసిన పంటలన్నీ దెబ్బతిన్నట్లే.. భారీ వర్షాలకు వాగులు పొంగుతున్నాయి. రాకపోకలకు అక్కడక్కడా అంతరాయం ఏర్పడింది. కొండపి, సంత నూతలపాడు మండలాల మధ్య ముసి ప్రవాహంతో రాకపోకలు ఆగిపోయాయి. మూడు రోజుల్లోనే జిల్లా సగటు వర్షపాతం 119.4 మి.మీ.లు నమోదైంది. అత్యధికంగా పీసీపల్లిలో 240.8 మి.మీ.లు కురవగా పొన్నలూరులో 207.4 మి.మీ.లు, శింగరాయ కొండ లో 191.2 మి.మీ.లు, మర్రిపూడిలో 177.2, పామూరులో 171.6, కొండపిలో 163.6, జరుగు మల్లిలో 159.6, ఒంగోలులోనూ 159.6 మి.మీ.లు కురిసింది. 26 మండలాల్లో 100 మి.మీ.లకు పైగా వర్షపాతం నమోదైంది. ఈ మండలాల్లో పంటలన్నీ దాదాపుగా చేతికందే పరిస్థితి కనిపించడం లేదు. వ్యవసాయశాఖ నష్టాల అంచనాలు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. వర్షం పూర్తిగా ఆగితేనే నష్టం ఎంతనేదీ తేలనుంది.

**31,812 ఎకరాల్లో పంట నష్టం**

**వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా**

తుపాన్ కారణంగా జిల్లాలో 31,812 ఎకరాల్లో పంట నష్టం జరిగింది వ్యవసాయ శాఖ జేడీ శ్రీనివాసరావు తెలిపారు. మినుము 10,426 ఎకరాలు, బొబ్బర్లు 2,265 ఎకరాలు, పొగాకు 5,987 ఎకరాలు, శనగ 12,633, వరి 376 ఎకరాల్లో నష్టం జరిగినట్లు పేర్కొన్నారు.

## అన్నదాత ఆత్మహత్యాయత్నం

(మొదటిపేజీ తరువాయి)

తెచ్చుకున్న పురుగుల మందును తాగాడు. వెంకట్రావు పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు, బంధువులు హుటాహుటిన అతడిని ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ నేపథ్యంలో ఒంగోలు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి.రమేష్‌బాబు, మండల వ్యవసాయాధికారి జి.స్వర్ణలత, ఎఇఒ సిహెచ్.శ్రీనివాసులు, విఆర్ఒ పి.మధు, గ్రామస్తులు దూడల తిరుపతిస్వామి ఆసుపత్రికి వెళ్లి వెంకట్రావును పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## ధాన్యాన్ని తెగనమ్ముకుంటున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

ఆమె ఆకస్మికంగా వాహనాన్ని నిలిపి పరిశీలించారు. కావూరు గ్రామం జాతీయ రహదారిపై 20 మంది రైతులు తడిచిపోయి రంగు మారిన ధాన్యాన్ని రైతులు కలెక్టర్‌కు చూపించారు. 75 కేజీల పరిమాణంతో ఉన్న 300 గోనె సంచులతో ధాన్యాన్ని రైతులు విక్రయిస్తుండగా తూకాలను ఆమె పరిశీలించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి పంట సాగు చేయడానికి రూ.25 వేలు పెట్టుబడి పెట్టామని, కూలి ఖర్చులు కూడా రావడం లేదని బుద్ధాం గ్రామ రైతులు కలెక్టర్ దష్టికి తెచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ మద్దతు ధరకే ధాన్యాన్ని రైతుల నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి పక్కాగా రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా నగదు జమ అవుతుందన్నారు.

## వెంకట నారాయణకు 'ఉగ్ర' నివాళి

**హనుమంతునిపాడు** : మండల పరిధిలోని కోటతిప్పల గ్రామానికి చెందిన ఆంద్ర వెంకట నారాయణ అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆంద్ర నారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నరసయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, తిరుపతిరెడ్డి,శేషయ్య,ఆవులయ్య పాల్గొన్నారు.

**వ్యవసాయ కార్మిక సంఘం సంతాపం**

ఆంద్ర వెంకటనారాయణ మృతదేహానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు, కనిగిరి ఎంఇఒ జయప్రసాద్, ప్రిన్సిపల్ స్వర్ణ రంగారావు, మత్తయ్య, చిన్న వెంకయ్య, నారాయణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# రైతు మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాశక్తి-తర్లుపాడు**

కేరళలో ఈనెల 13,14,15,16 తేదీల్లో నిర్వహిస్తున్న అఖిల భారతీయ 35వ రైతు మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం మార్కాపురం డివిజన్ కార్యదర్శి ఏరువా పాపిరెడ్డి కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి రైతులకు పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చెన్నారెడ్డిపల్లె గ్రామ రైతు సంఘం కమిటీని మార్కాపురం డివిజన్ రైతు సంఘం కార్యదర్శి ఏరువా పాపిరెడ్డి అధ్యక్షతన ఎన్నుకున్నారు. కార్యదర్శిగా చెరుకుల కాశిరెడ్డి, గౌరవాధ్యక్షుడిగా నిమ్మల చెన్నారెడ్డి, అధ్యక్షుడిగా చెరుకుల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా చెరుకుల వెంకట్‌రెడ్డి, చెరుకుల సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శులుగా మోర అనంతరెడ్డి, ఆరికట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్‌గా అంకిరెడ్డి, ఉపసహాయ కార్యదర్శిగా రామచంద్రారెడ్డి, సభ్యులుగా వి.అల్లూరయ్య, సిహెచ్.వెలుగొండారెడ్డి, ఎస్.వెంకటరెడ్డి, కె.తిరుపతయ్య, సిహెచ్.గాలయ్య, సిహెచ్.వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

# అర్జీల పరిష్కారానికి చర్యలు : ఎస్‌పి

**ప్రజాశక్తి -ఒంగోలు క్రైం**

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత కాలపరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. ఎస్‌పి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యలపై 46 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజలు అనధికార లింకులు క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుమానిత వ్యక్తులు బ్యాంక్ ఖాతా వివరాలు అడిగినా, లారటరీలో గిఫ్ట్ వచ్చిందని చెప్పినా నమ్మవద్దని ఎస్‌పి తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. లేకుంటే నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి అడ్మిన్ కె.నాగేశ్వరరావు, డిఎస్‌పిలు బి.మరియదాసు, పల్లంరాజు, వి.శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**హోంగార్డులకు అభినందనలు**

గొలుసు చోరీ చేసి పరుగెడుతున్న దొంగను వెంటాడి పట్టుకున్న ఘటన ఆదివారం అర్ధరాత్రి ఆర్‌టిసి బస్టాండ్‌లో చోటు చేసుకుంది. ఒన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం, శ్రీరంగాపురం గ్రామానికి చెందిన నారాయణ, బాలదుర్గ బస్సు కోసం 12వ నంబర్ ప్లాట్‌ఫారం వద్ద ఉన్నారు. అదే సమయంలో సంతనూతలపాడుకు చెందిన మండే నేతాజీ అనే వ్యక్తి బాల దుర్గ మెడలోని రెండున్నర సవర్ల బంగారు చైనును లాక్కుని పరిగెత్తాడు. దీంతో బాధితురాలు ఆ సమయంలో బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు జి.హనుమంతరావు, డి.బాబూరావుకు తెలిపింది. స్పందించిన హోంగార్డులు నిందితుడి వెంబడించి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దొంగను చాకచక్యంగా పట్టుకున్న హోంగార్డులను ఎస్‌పి మల్లిక గర్గ్ అభినందించి ప్రశంశాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒన్‌టౌన్ సిఐ వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



హోంగార్డులను సన్మానిస్తున్న ఎస్‌పి

## మౌమిన్‌కు సత్కారం

**ఒంగోలు సబర్బన్** : జడ్‌పిలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్‌కె.మౌమిన్ ఎపిఎన్‌జిఒ ఒంగోలు యూనిట్ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం తరుపున ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో మౌమిన్‌ను జడ్‌పి సిఇఒ జాలిరెడ్డి, అకౌంట్స్ అధికారి శ్రీనివాసరెడ్డి, మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, జడ్‌పి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస రావు, మూర్తి, జిల్లా పరిషత్ పరిపాలనాధికారులు నరేంద్రదేవ్,పివిఎస్–ఎస్.శర్మ, సత్యం, రహమాన్, రవిప్రసాద్, దేవసేన, సుశీల, ఈదర సుశీల సోమవారం అభినందించారు. దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.

## విద్యార్థుల ప్రతిభ

**శింగరాయకొండ** : గుంటూరు జిల్లాలోని ఎన్‌టిఆర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 11న అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని దేవ హాసిని మొదటి స్థానం, వర్షితసాయి తతీయ స్థానం సాధించారు. శ్రీ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థి బహలేష్ కట్ట విభాగంలో మొదటి స్థానం, మహిత్ ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ స్థానం సాధించిన దేవా హాసినిని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎజిఎం వై.అనిల్ ,స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మణరావు, డీన్ శ్రీనివాస్ రావు, ప్రైమరీ ఇన్‌ఛార్జి అమరవేణి, ఆర్ఒ మధు తదితరులు అభినందించారు.


## ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలి : ఎంఇఒ

**యర్రగొండపాలెం** : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలని ఎంఇఒ ఆంజనేయులు తెలిపారు. స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ పాఠశాల రికార్డులు, రిజిస్టర్లు, భోజన సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, జయరావు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో..**

## డబుల్ ఎంట్రీలు తొలగించాలని వినతి

**కనిగిరి** : ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు ,అనర్హులను తొలగిం చాలని కోరుతూ తహశీల్దారు పుల్లారావుకు జెవివి ,సిఐటియు, యుటిఎఫ్ నాయకులు సోమ వారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకలు మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ 41లో తాతిరెడ్డి రాకేష్ అనే పేరు 6 సార్లు నమోదు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి కనిగిరి డివిజన్ కార్యదర్శిజి.శ్రీనివాసరెడ్డి, సిఐటియు నాయకులు పిసి.కేశవరావు, యుటిఎఫ్ నాయకులు వి. మాల కొండారెడ్డి, అచ్చిరెడ్డి పాల్గొన్నారు. **పిసిపల్లి :** ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలను తొలగించాలని కోరుతూ తహశీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ డివి. రమాణారెడ్డికి సిఐటియు, యుటిఎప్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటర్ జాబితా పరిశీలించి డబుల్ ఎంట్రీలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్.ఏసుబాబు, సిఐటియు నాయకుడు పి.మహేష్ పాల్గొన్నారు.


తహశీల్దారుకు నాయకుల వినతి

**వేలం ప్రకటన**
**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి దర్శి వారి కోర్టులో**
**ఒ.యస్. 215/2008**
**ఇ.పి. 3/2015**

చిన్నపురెడ్డి ధనలక్ష్మి .... డి.హెచ్.ఆర్
వర్సెస్
యాడిక వెంకటరెడ్డి .... జె.డి.ఆర్

పై కోర్టు నందు దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా భూమిని తే. 02-01-2023 దిన ఉదయం గం. 10-30 ని.లకు బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును. కాన వేలములో పాల్గనదలచిన పాటదారులు శ్రీకోర్టు వారి ఎదుట హాజరై పాటలో పాల్గనవచ్చును.

**షెడ్యూలు**

ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, దరిశి సబ్ డిస్ట్రిక్ట్, తాళ్ళూరు మండలం,నాగంబట్లపాలెం గ్రామ సర్వే నెం. 137/6 ఎ. 1-19 శెంట్లు తోటభూమికి హద్దులు :
**తూర్పు :** గుజ్జుల యోగిరెడ్డి భూమి
**దక్షిణం :** యాడిక శ్రీనివాసరెడ్డి తండ్రి హనుమారెడ్డి భూమి
**పడమర :** యాడిక శ్రీనివాసరెడ్డి తండ్రి హనుమారెడ్డి భూమి
**ఉత్తరం :** గుజ్జుల యోగిరెడ్డి భూమి
**డి.హెచ్.ఆర్. విలువ : రూ. 1,00,000/-**
**అమీనా విలువ : రూ. 6,00,000/-**
**వేలం తేది : 02-01-2023**
**( శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు )**
**విచారణ తేది : 09-01-2023** ఇట్లు
**దరిశి** **యం.సుబ్బారెడ్డి**
**తేది 12-12-2022** అడ్వొకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9347728417**

**వేలం ప్రకటన**
**మహారాజశ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**EP No : 102/2019**
in
**OS No : 634/2015**

గోకనకొండ సుబ్బారావు ... డి.హెచ్.ఆర్
వర్సెస్
బుర్ర శ్రీనివాసులు .... జె.డి.ఆర్

పై నెంబర్ లోని జె. డి. ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తి ని కోర్టువారు తేదీ 28/12/2022 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో బహిరంగ వేలం జరుగును కావలసినవారు సదరు కోర్టు వారి షరతులకు లోబడి పాటలు పాల్గొని కొనుగోలు చేయవచ్చును

**షెడ్యూల్**

ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ -ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్- ఒంగోలు గ్రామ సర్వే నెంబరు 290. 286. చదరపు గజములు లేక 354/4. గదులు ఇంటిస్థలం కు హద్దులు
**తూర్పు :** 40 అడుగుల రోడ్డు ఈ దిశ 66అడుగులు
**దక్షిణం :** 20 అడుగుల రోడ్డు ఈ దిశ 39 అడుగులు.
**పడమర :** బాచిన వీరరాఘవయ్య ఇతరులు ఖాళీ స్థలం ఈ దిశ 66అడుగులు
**ఉత్తరం :** తుమ్మల సత్యభామ ఇతరులు ఖాళీ స్థలం ఈ దిశ 39అడుగులు
డి హెచ్ ఆర్ విలువ రూ 20,00,000/-
అమీనా విలువబీ రూ 29,00,000/-
మార్కెట్ విలువబీ రూ 1,28,00,000/-
ఈ హద్దులలోని అవిభాజిత 1/2వంతు వాటాలో **SVL**, ఎన్‌క్లేవ్ గౌండ్ ఫ్లోర్ నాలుగు ఫ్లోర్‌లు **G1,101,201, 301,401)**
**వేలం వాయిదా తేదీ : 28-12-2022**
**ఫర్ దర్ హియరింగ్ : 04-01-2023**

ఇట్లు
**ఆళ్ల హరి బాబు**
**ఆళ్ల రవిచంద్ర**
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు
ఒంగోలు

ప్రజాశక్తి 3
మంగళవారం 13 డిసెంబరు 2022

# కార్మిక సమస్యలపై నిరంతర పోరాటం: సిఐటియు

**ప్రజాశక్తి-మార్టూరు రూరల్**

ఉద్యోగ, కార్మిక, అసంఘటిత రంగ కార్మిక వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిఐటియు నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు అన్నారు. సోమవారం మండల కేంద్రం మార్టూరులో సిఐటియు నాల్గవ మండల మహాసభ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించారు. ముందుగా సిఐటియు పతాకాన్ని సభా ప్రాంగణం వద్ద బత్తుల హనుమంతరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు మర్రి సుభాషిణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఈ మహాసభలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం నిర్వహించేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. అనంతరం సిఐటియు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఎం రమణమూర్తి బి హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా రాణి, ఎం చిన్న, సహాయ కార్యదర్శిగా మర్రి సుభాషిణి కోశాధికారిగా ఎం శివయ్య ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు హనుమంతరావు

## ఉద్యోగాలకు 'సెయింట్ ఆన్స్' విద్యార్థులు ఎంపిక

**ప్రజాశక్తి-వేటపాలెం**


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

చీరాలలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన 11 మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసెప్స్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇన్ఫోసెప్స్ కంపెనీని 2004లో నాగపూర్‌లో స్థాపించారు. ఇది బిజినెస్ సొల్యూషన్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కంపెనీ. భారతదేశంలో ఈ కంపెనీకి నాగపూర్, చెన్నై, బెంగళూరు, పూనేలలో బ్రాంచీలు ఉన్నాయి. ఈ కంపెనీ ప్రతినిధులు 2023లో ఇంజినీరింగ్ పూర్తి కానున్న విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో భాగంగా మొదటగా ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించగా 226 మంది పాల్గొన్నారు. అందులో ఎనలిటికల్ టెస్టుకు 64 మంది అర్హత సాధించారు. వారిలో 14 మంది మానేజీరియల్ రౌండ్ ఇంటర్వ్యూకు అర్హత సాధించారు. అందులో 11 మంది (సిఎస్ఇ-9మంది, ఇసిఇ-2) విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాలరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల వార్షిక వేతనం, ఇతర అలవెన్సులు లభిస్తాయని కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. వీరికి రెండో సంవత్సరం నుంచి సి, సి ప్లస్ ప్లస్, పైథాన్, యాప్టిట్యూడ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇవ్వడం వలన ఈ ఎంపికలను సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 2023 ఫిబ్రవరి మొదటి వారంలో కంపెనీలో ఇంటర్న్‌షిప్‌నకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ పి హరిణి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ కె జగదీష్ బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



ఎస్ఎఫ్ఐ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

## ఎస్ఎఫ్ఐ మహాసభలను విజయవంతం చేయాలి

**ప్రజాశక్తి-భట్టిప్రోలు:** భారత విద్యార్థి ఫెడరేషన్ 17వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా అధ్యక్షుడు పి మనోజ్ మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీలో ఈ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ సభలకు ఎస్ఎఫ్ఐ వ్య వస్థాపకులు, త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ పాల్గొంటారని తెలిపారు. బిజెపి అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను, అదే రీతిలో ఏపిలో కూడా అమలు చేస్తున్న విద్యా చట్ట వ్యతిరేక చర్యలపై చర్చిస్తామని పేర్కొన్నారు. తీసుకోవలసిన పోరాట వ్యూహాలపై ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. ఈ సభలకు బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా సహకార శాఖ

**ప్రజాశక్తి-పర్చూరు:** పర్చూరు మండల పరిధిలోని అడుసుమల్లి గ్రామంలో సహకార శాఖ సహాయ సహకారాలతో నూతనంగా నిర్మించిన హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంక్ సోమవారం పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ రావి రామనాథంబాబు అధ్యక్షతన ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మార్కెటింగ్, సహకార శాఖ ప్రధాన సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఆప్కాబ్ ఛైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారామ్ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ మాదాసి వెంకయ్య, ప్రకాశం జిల్లా డిసిఎంఎస్ ఛైర్ పర్సన్ రావి పద్మావతి, హెచ్‌పిసిఎల్ అధికారులు హాజరై పెట్రోల్ బంకును ప్రారంభించారు.

## సంతోషంగా జరుపుకునే పండుగ క్రిస్మస్: వేగేశన

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

క్రిస్మస్.. ప్రపంచంలో ప్రజలంతా సంతోషంగా జరుపుకునే పండుగ అని వేగేశన ఫౌండేషన్ అధినేత వేగేశన నరేంద్రవర్మ అన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం స్థానిక సూర్య కాశీ ఫంక్షన్ ప్లాజాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశన క్రీస్తు జీవితం, ఆయన చేసిన కార్యాలు, ఆయన బోధనలు ప్రజలను ఎంతో ప్రభావితం చేశాయని అన్నారు. ఆయన పుట్టుకలో తగ్గింపు, ఆయన మరణంలో త్యాగం మానవాళికి ఆచరణీయమని అన్నారు. ప్రతి సంవత్సరం వేగేశన ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రాండ్ క్రిస్మస్ వేడుక ఈ నెల 19వ తేదిన సాల్వేషన్ ఆర్మీ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయన కోరారు. అనంతరం కేక్ కట్ చేసి దైవజనులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్, సలగల రాజశేఖర్ బాబు, తాత జయప్రకాష్ నారాయణ, మానం విజేత, పల్లం సరోజని, జిట్టా ప్రమీల రాణి, చెన్నుపాటి హైమవతి, గ్లోరీ ఎనయేట్, గుంపుల కన్నయ్య, తానికొండ దయ బాబు, మందపాటి ఆంధ్రయ్య, మద్దాల ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను తక్షణమే ఆదుకోవాలి

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా:** బాపట్ల నియోజకవర్గంలో మాండోస్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ డిమాండ్ చేశారు. మాండోస్ తుఫాన్ ప్రభావంతో బాపట్ల నియోజకవర్గంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని, బలమైన ఈదురు గాలులతో దాదాపు 10వేల ఎకరాలలో పంట నెలకొరిగిందని పేర్కొన్నారు. 7 వేల ఎకరాలలో పండిన పంట ధాన్యం ఓదెల మీద ఉండగా తడిసిపోయిందని పేర్కొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**ప్రజాశక్తి-బాపట్ల రూరల్**



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిఐటియూ నాయకులు

డిసెంబర్ 16, 17 తేదీల్లో చీరాలలో జరుగుతున్న బాపట్ల జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బాపట్లలో గోడ ప్రతుల్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ శుక్ర, శని వారాల్లో చీరాలలోని అంబేద్కర్ భవన్లో జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలు ప్రారంభం రోజు 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు చీరాల మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుంచి ర్యాలీ అనంతరం గడియార స్తంభం దగ్గర బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభలో జిల్లాలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి తిరుమలరెడ్డి, సామేలు, కుమార్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు: ఎంపిడిఒ

**ప్రజాశక్తి-సంతమాగులూరు**


మాట్లాడుతున్న ఎంపిడిఒ

గ్రామ ప్రణాళిక రూపొందించే ముందుగా, గ్రామ ప్రజలతో చర్చించి, వారి అవసరాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఒ ఎం సాంబశివరావు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలులో, మండల స్థాయి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధి సాధించటానికి ప్రణాళికలు తయారు చేయవలసి ఉందన్నారు. ప్రజా అవసరాలైన నీటి సరఫరా, పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఆరోగ్యం, విద్య, పోషకాహారం మొదలైన కీలకమైన ప్రజా సేవలను అందించడం గ్రామపంచాయతీ ప్రధాన విధి అన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా వాటిని అనుసరించి పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారి లావణ్య, వెలుగు ఏపిఎం దుడ్డు మస్తాన్‌రావు, ఈవోఆర్‌డి ప్రసాద్, ఎంఈఓ వి కోటేశ్వరరావు, డ్వాక్రా మహిళలు, ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### ఏఆర్ కానిస్టేబుల్‌కు గాయాలు

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు**

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలైన సంఘటన సోమవారం మద్దిరాలపాడు వద్ద జరిగింది. వివరాల ప్రకారం ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నల్లమల్లి రమేష్ డ్యూటీకి వెళుతుండగా వర్షం కారణంగా పక్కన ఆగి ఉండగా వెనకనుంచి మరో దిచక్రవాహనం గుద్దడంతో రమేష్ కాలుకు బలమైన దెబ్బతగిలిందె. స్థానికులు 108 వాహనంలో ఆస్పత్రికి చేర్చారు.

## డివైడర్‌ను ఢీకొన్న టూరిస్టు బస్సు

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**



డివైడర్‌ను ఢీకొన్న బస్సు

గుంటూరు నుంచి కర్నూలు వెళుతున్న అయ్యప్ప స్వాముల ప్రైవేటు ట్రావెల్స్ బస్సు తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో దోర్నాల పట్టణంలోని నటరాజ్ సెంటర్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టి ముందుకు దూసుకెళ్లింది. దీంతో బస్సు ముందు భాగం దెబ్బతినింది. ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని పట్టణ ప్రజలు తెలిపారు.


బోల్తా పడిన కారు

## కారు బోల్తా పడి ఒకరికి గాయాలు

**ప్రజాశక్తి-మద్దిపాడు**

మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు ఫ్లై ఓవర్ జాతీయ రహదారిపై కారు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి ఒంగోలు వైపు వెళుతున్న కారు ఘటన స్థలం వద్ద తిరగబడింది. కారులో ఉన్న ఒక వ్యక్తికి తలకు గాయం కాగా స్థానిక పిహెచ్‌సికి తరలించారు. క్షతగాత్రుడికి డాక్టర్ మానస చికిత్స చేశారు.

## 14న ఆరోగ్య మేళా

**ప్రజాశక్తి-మేదరమెట్ల**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 14వ తేదిన ఆరోగ్య మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రాసంగలపాడు పిహెచ్‌సి వైద్యాధికారి ఎం అవినాష్ తెలిపారు. సోమవారం ప్రాసంగలపాడు వైద్యశాలలో ఆరోగ్య మేళాను నిర్వహించి సుమారు 40 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ ఆరోగ్య మేళా కార్యక్రమంలో గుండె జబ్బులు, క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధుల వంటి దీర్ఘకాలిక రోగాలకు కూడా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కెపి రాజు, ఆరోగ్య విస్తరణ అధికారులు ఏ మహాలక్ష్మి, డి కోటేశ్వరి, ఎన్ సుభద్ర, ఏ. ప్రశాంతి, డి అనురాధ పాల్గొన్నారు. రావినూతలలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం మండలంలోని రావినూతల గ్రామంలో బుధవారం గ్రామపెద్దల సహకారంతో ఉప ఆరోగ్య వైద్యశాలలో గుంటూరు పెద్దకాకాని వారి శంకర్ కంటి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే రోగులు ఆధార్‌కార్డు తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.

## నేషనల్ మీట్‌కు ఎంపిక

**ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్**

నాగార్జున యూనివర్సిటీలో జరుగుతున్న నేషనల్ సెలక్షన్‌లో భాగంగా 1500 మీటర్లు, 800 మీటర్లు రెండు విభాగాలలో మొదటి స్థానంలో నిలిచి జనవరిలో జరగబోయే ఇంటర్ కొలాబరేట్ యూనివర్సిటీ నేషనల్స్‌కు ఎంపికయిన దీర్ఘాల విష్ణువర్ధన్‌ను గ్రామ ప్రముఖులతో పాటు ఆదర్శ హైస్కూలు కరస్పాండెంట్, యాజమాన్యం అభినందించారు.

# ఎడతెరిపి లేని వర్షాలు.. దెబ్బతిన్న పంటలు

**ప్రజాశక్తి-పంగులూరు**

గత నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న, వర్షాలకు మండలంలోని, పంట పొలాలు అతలాకుతలమయ్యాయి. రోజూ వర్షం కురవటం, వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేకపోవడంతో, కొన్ని పొలాలు నీటిలో మునిగాయి. మూడు రోజుల నుంచి వర్షపు నీళ్లలో నానటం వలన, పైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పైకి పచ్చదనంగా కనపడిన, పైర్లు బతుకుతాయో లేక దెబ్బతిని పోతాయో అర్థం కాక, రైతాంగం సతమతమవు తున్నారు. మండలంలోని కోటపాడు, మల్లవరం, బూ, చందలూరు, ఆరికట్లవారిపాలెం, నూజిల్లపల్లి, కొప్పెర పాడు, పొలాలకు వర్షపు దెబ్బ తగిలింది. ఈ గ్రామాల్లో రబీలో మొక్కజొన్న, శనగ, పైరును ఎక్కువగా సాగు చేశారు. ఈ రెండు పైర్లు ఇప్పుడిప్పుడే ఎదిగే దశకు వచ్చాయి. ఈ సమయంలో వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడం వలన, పొలాల్లో ఎక్కడికక్కడే నీళ్లు నిలిచిపోయా యి. కొన్ని పొలాల్లో పైరు కూడా మునిగిపోయింది. రైతులు పొలంలో నీరు తొలగించిన కొద్దిసేపటికి, మళ్ళీ వర్షాలు కురవడం, మళ్లీ మునిగిపోవడం వలన, ఈ పైర్లు బతుకుతాయో లేదో కూడా అర్థం కాక, రైతులు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ఈపాటికే ఎకరాకు సుమారు 20 వేల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టిన రైతులు ఏం చేయాలో అర్థం కాక సతమతమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో పొగాకు కూడా దెబ్బతిని పోతోందని పలువురు రైతులు తెలిపారు. పొగాకు కూడా ఈ సంవత్సరం మండలంలో విస్తారంగా సాగు చేశారు. మరో రెండు రోజుల్లో మరో తుఫాను ఉందని తెలియడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం పంట పొలాలు మొత్తం రైతాంగాన్ని నష్టాలపాలు చేసే విధంగా ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

**విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలి: రైతు సంఘం**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, నష్టపోయిన రైతులకు ఎరువులు, విత్తనాలు, ఉచితంగా సరఫరా చేయాలని, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, రాయిని వినోద్ బాబు డిమాండ్ చేశారు. మండలంలో వర్షానికి దెబ్బతిన్న పైర్లను, సోమవారం నాయకులు పరిశీలించారు. వర్షం వల్ల మునిగిపోయిన శనగ, మొక్కజొన్న, పొగాకు, పంటలను వెంటనే అధికారులు పరిశీలించాలని కోరారు. ఈ పంటలు కోలుకునే పరిస్థితి లేదని అన్నారు. ఈ ప్రభావం పది రోజుల తర్వాత కనిపిస్తుందని వారు చెప్పారు. అధికారులు వెంటనే కదిలి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భవనం బ్రహ్మారెడ్డి, వీరగంధం రంగారావు, గుర్రాల శ్రీనివాసరావు, తోటకూర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.





పంగులూరు మండలంలో నీట మునిగిన శనగ పైరును పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు, వర్షాలకు దెబ్బతిన్న పొగాకు

**ఇంకొల్లు రూరల్:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇంకొల్లు మండలంలోని మిర్చి పంటలను ఉద్యాన అధికారి డి రవిప్రకాష్ బాబు పరిశీలించారు. ఇంకొల్లు మండలంలోని కొణికి, గంగవరం, ఇంకొల్లు గ్రామాల్లో మిరప పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందజేశారు. ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవటానికి లీటరు నీటికి 10 గ్రాముల యూరియా, 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు. మొక్కలు వడబడి తలలు వాల్చినట్లయితే లీటరు నీటికి 5 గ్రాముల మెగ్నీషియం సల్ఫేటు కలిపిన ద్రావణం పిచికారీ చేసుకోవాలన్నారు. మొట్ట మొదలుగా పొలంలో నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపించుకోవాలన్నారు. పైపాటుగా ఎకరానికి అదనంగా 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్, 100 కిలోల వేపపిండి వేయాలన్నారు. మొక్కలు తేరుకొన్న తర్వాత స్థూల పోషక మిశ్రమాన్ని 5 గ్రాములు లీటరు నీటికి మరియు సూక్ష్మపోషక మిశ్రమాన్ని 2.5 గ్రాముల లీటరు నీటిలో కలిపి ఒక దాని తరువాత ఒకటి వారం రోజుల వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు. ఆయన వెంట విహెచ్ఏలు కె పరమేశ్వరి, ఎం ప్రశాంత్ ఉన్నారు.

123 వర్షం కారణంగా దెబ్బతిన్న పొలాలు

**మేదరమెట్ల:** గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల మండలంలో వందల ఎకరాలలో సెనగ, పొగా కు తోటలు పూర్తిగా మునిగిపోయాయి. తద్వారా ఎంతో నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. మండలంలో మునిగిపోయిన పంట పొలాలను స్థానిక ఏవో పి శ్రీనివాస రావు సందర్శించి నష్టాన్ని రైతులను అడిగి అంచనా వేస్తున్నారు. అనేక గ్రామాలలో పొగాకు తోటలో మునిగి పోయాయి. ముదురు తోటలు పడిపోయాయి. ఈ విపత్తు నుంచి కోలుకోవడం ఎలా అని రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ అధిక వర్షం పంటలన్నింటికీ నష్టాన్ని తెచ్చిపెట్టిందని రైతులు అంటున్నారు.

**పెద్దదోర్నాల:** గత మూడు రోజులుగా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండడంతో దోర్నాల మండలంలో మిర్చి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కోత కోసి కల్లాల్లో మిర్చిని ఆరబోసుకున్న రైతులు ఏకధాటిగా మూడు రోజులుగా కప్పిన పట్టలు తీయకపోవడంతో కాయలు కుళ్లి బూజుపట్టి పనికి రాకుండా పోతాయని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అలాగే కొంతమంది రైతుల కల్లాల్లోకి కింద నుంచి నీరు పోవడంతో ఎప్పుడు తెరపిస్తుందా ఎదురు చూస్తున్నారు. మిర్చి పంట దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.





ఇంకొల్లు మండలం కొణికిలో మిర్చి పంటలను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారులు, దోర్నాలలో మిర్చికి పట్టాలు కప్పిన దృశ్యం




సింధుకు బంగారు పతకం అందిస్తున్న తాతారావు

## సింధుకు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం

**ప్రజాశక్తి-పర్చూరు**

ఏలూరులో ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు జరిగిన 5వ రాష్ట్ర స్థాయి బధిరుల క్రీడా పోటీలలో పర్చూరు మండలం నాగులపాలెం బధిరుల పాఠశాల విద్యార్థిని పి సింధు ప్రథమ స్థానంలో నిలిచింది. షాట్‌పుట్ జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి బధిరుల క్రీడల అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ తాతారావు సింధుకు బంగారు పతకాన్ని అందజేశారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించటం ఎంతో ఆనందంగా ఉందని అంటూ పాఠశాల కరస్పాండెంట్ నాగుబడి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయిని సీహెచ్ ఉమాదేవి, ఉపాధ్యాయులు కె ఆంజనేయులు, సిబ్బంది సింధుని అభినందించారు.

## కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**ప్రజాశక్తి-నగరం:** కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ కోరారు. సీఐటీయూ నగరం మండల మహాసభలో ఆయన మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని, ఆ మేరకు కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు పోరాటాలు కార్యాచరణ రూపొందించటం కోసం చీరాలలో 16,17 తేదీలో జరిగే సీఐటీయూ బాపట్ల జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. మహాసభలో భాగంగా సిఐటియు నూతన మండల కమిటీ 10 మందితో ఎన్నికయింది. అధ్యక్షులు ఎం చంద్రరావు, ప్రధాన కార్యదర్శి కె రత్నకుమారి, కమిటీ సభ్యులు జి మరియదాసు, కె రాంబాబు, డి.సునంద, డి. జ్యోతి, డి సుమతి తదితరులు ఎన్నిక అయ్యారు. ఈ మహాసభలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఒల సమస్యలు పరిష్కరించాలని వినతి

**ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్**

గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ అధికారులు ఇంకొల్లు డిప్యూటీ తహశీల్దారు జి గీతారాణికి వినతి పత్రాన్ని అందజేశారు. పని ఒత్తిడి కారణంగా మృతి చెందిన గ్రామ రెవెన్యూ అధికారుల కుటుంబాలకు న్యాయం చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని, సర్వేకు సంబంధించి దీర్ఘ కాలిక ప్రణాళిక ఉండాలని, విఆర్‌ఓలకు సచివాలయాల్లో కంప్యూటర్, స్టేషనరీ ఇవ్వాలని, పని వేళల్లో మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని, సెలవుల్లో పని మినహాయించాలని ఇంకా అనేక సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అర్జీ అందజేసిన వారిలో విఆర్‌ఓ సంఘం అధ్యక్షులు కృష్ణప్రసాద్, విఆర్‌ఓలు రంగా, సురేష్, అనంతలక్ష్మి, వాణి తదితరులు ఉన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ప్రజాశక్తి-చెరుకుపల్లి**

విద్యార్థులు శాస్త్ర సాంకేతి రంగాలలో ప్రతిభ కనబరిచి భావి భారత శాస్త్రవేత్తలుగా రూపుదిద్దుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ను ఆయన ప్రారంభించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సైన్సు అంశాలను ప్రదర్శించారు. హై స్కూల్ స్థాయి నుంచి అద్భుత ప్రతిభ కనబరిస్తున్న విద్యార్థులను ఎంపీపీ, ఇతర నాయకులు, అధికారులు అభినందించారు. విద్యార్థుల ప్రతిభను గమనించిన అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చెన్ను కోటేశ్వరరావు, మంచాల విజయ్ కిషోర్ బాబు, దొంతి పోయిన వెంకటేశ్వర రెడ్డి, కాటూరి విజయనిర్మల కష్ణయ్య, కాటూరి వీరయ్య, కాటూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం: ఎంపిపి

**ప్రజాశక్తి-చెరుకుపల్లి**

మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం అందించాలని మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేశారు. మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని తిని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు చెన్ను కోటేశ్వరరావు, పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్ బాబు, ఇన్‌ఛార్జి ప్రధాన ఉపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ, కాటూరి కృష్ణయ్య, కాటూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పి ఆధ్వర్యంలో 'స్పందన'

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, భూతగాదాలు, ఇతర సమస్యలపై 32 మంది ఫిర్యాదుదారులు తమ బాధలు, సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు. జిల్లా ఎస్పీ పిటీషనర్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో ఫోన్ చేసి స్వయంగా మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి మహేష్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఏం మురళీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమం నిర్వహించిన ఎస్‌పి

## చంద్రబాబుకు పిచ్చి పట్టింది: కోన

**ప్రజాశక్తి-బాపట్ల రూరల్:** నారా చంద్ర బాబు నాయుడుకు పిచ్చిపట్టిందని, ఆయనను ఎర్రగడ్డలో చేర్చాలని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. సోమవారం బాపట్ల అంబేడ్కర్ బొమ్మ సెంటర్‌లో జరిగిన మా కిదేమి ఖర్మ చంద్రబాబు అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అసత్య ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ఆయనకు అవకాశం ఇస్తే అందరికి మేలు చేస్తానని చెప్పడం చంద్రబాబు కే చెల్లిందన్నారు. ఎన్నిసార్లు అవకాశం ఇచ్చిన బాబు ముఖ్యమంత్రి గా ఏమి మేలు చేశారో చెప్పాలన్నారు. బాపట్ల అభివృద్ధి ఇక్కడ ప్రజలకు తెలుసు అన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అర్జీలను వెంటనే పరిశీలించాలి: కలెక్టర్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

జిల్లాలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలోని సచివాలయాల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాల పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. జిల్లాలో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటల అంచనాలు తయారు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్య శాఖ జెడి సురేష్, రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ డిఎస్‌ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

# నీటిలోనే పంటలు..

- ఉరకలెత్తుతున్న పొగాకు, పత్తి
- మొలకలెత్తుతున్న మినుము, బొబ్బర్లు
- తడిసిన మిర్చి, వరి ధాన్యం
- ఆందోళనలో రైతులు

**తుపాన్ ప్రభావంతో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురిశాయి. దీంతో పంటలు నీట మునిగాయి. చేతికందే దశలో పంటలు నీట మునగడంతో ఏమి చేయాలో పాలు పోక రైతులు లబోదిబో మంటున్నారు. వర్షం తగ్గిన తర్వాత పంట నష్టాలు అంచనా వేసే అవకాశం ఉంటుందని అధికారులు చెబు తున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పరిశీలించారు. నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.**


కొండపిలో నీట మునిగిన పొగాకు పంట


త్రిపురాంతకంలో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**ప్రజాశక్తి-త్రిపురాంతకం**

తుపాన్ కారణంగా మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో దెబ్బతిన్న వరి మిర్చి పంటలను మార్కాపురం సబ్ కలెక్టర్ సేదు మాధవన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తుపాన్ కారణంగా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి సాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఓబులరెడ్డి వెంకట తిరుమలయ్య, తహశీల్దారు కిరణ్, ఎఒ నీరజ, ఎంపిటిసి ఎనిబర ఏసేబు, రైతులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **టంగుటూరు :** తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి మండల పరిధిలోని తూర్పునాయుడుపాలెం, సూరారెడ్డి పాలెం, వల్లూరు గ్రామాలలో తడిసిన పొగాకు, మినుము పంటలను కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రకతి వైపరీత్యాలు రాష్ట్రాన్ని వెంటాడుతున్నాయని ఆరోపించారు. తుపాన్ ప్రభావంతో కొండపి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు. పొగాకుకు ఎకరాకు రూ.25 వేలు, శనగ, మినుము పంటలకు ఎకరానికి రూ. రూ.15 వేల వంతున నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య డిమాండ్ చేశారు. **జరుగుమల్లి :** తుపాన్ ప్రభావంతో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సుమారు 8 వేల ఎకరాలలో పొగాకు, శనగ పంటలు దెబ్బతిన్నట్లు కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. వర్షం కారణంగా మండలపరిధిలోని దావగూడూరు, చిరికూరపాడు, నర్సింగోలు, పైడిపాడు, రెడ్డిపాలెం, అక్కచెఱువుపాలెం గ్రామాలలో దెబ్బతిన్న పొగాకు, శనగ పంటలను ఎమ్మెల్యే స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ పంటల దెబ్బతిని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, నాయకులు చదలవాడ బ్రంహేంద్రం, పాతూరి కోటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, కొమ్మాలపాటి కృష్ణ, ఎనిమిరెడ్డి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

**దెబ్బతిన్న పంటలు పరిశీలన**

వర్షం కారణంగా మండల పరిధిలోని నర్సింగోలు గ్రామంలో దెబ్బతిన్న పంటల ఎఒ యుగంధరరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ మండలంలో శనగ పంట 5,900 ఎకరాలు, మినుము పైరు 900 ఎకరాలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** తుపాన్ కారణంగా రాచర్ల మండలం చెర్లోపల్లి, యడవల్లి, సత్యవోలు గ్రామాలలో దెబ్బతిన్న పంటలను ఎఒ షేక్ అబ్దుల్ రఫీక్ పరిశీలించారు. ప్రాథమిక అంచనా ప్రకారం 1,930 ఎకరాల్లో శనగ, 450 ఎకరాలల్లో పొగాకు , 315 ఎకరాల్లో మినుములు, 71 ఎకరాల్లో వరి, 80 ఎకరాల్లో నువ్వు పంటకు నష్టం వాటిలినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.సంపత్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్, కె.నందిని పాల్గొన్నారు. **పెద్దారవీడు :** తుపాన్ కారణంగా మండల పరిధిలోని సానికవరం, మద్దలకట్ట, బద్వీడు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఒ బుజ్జిబ్బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు లాల రవి, శ్రీకాంత్, మల్లికార్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** తుపాన్ ప్రభావంతో నాలుగు రోజుల కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది మండల పరిధిలోని రైతులు 4 వేల ఎకరాల్లో మినుము, 6వేల ఎకరాల్లో కంది, 600 ఎకరాలు పొగాకు, 1,800 ఎకరాలలో శనగ పంటను సాగు చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మినుము కాయలు పగిలి మొలకలు వచ్చాయి. కంది పంట పూర్తిగా దెబ్బతింది. శనగ పంటలో నీరు నిల్వ ఉండటంతో పైరు పనికిరాకుండా పోయింది. మినుము పంట సాగు చేసిన రైతులు సుమారు రూ.8 కోట్ల నష్టపోయినట్లు అంచనా.

**పంటలు పరిశీలన :** వర్షం కారణంగా నీట మునిగిన పంటలను ఎఒ రంగకష్ణ, తహశీల్దారు నాగార్జునరెడ్డి పరిశీలించారు. మొగల్లూరు, రామలింగాపురం గ్రామాల్లో దెబ్బతిన్న మినుము, శనగ పంటలను వారు పరిశీలించారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలివర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వైస్ ఎంపిపిలు తాతపూడి మేరీ పుష్ప, వై.భారతీయులు ప్రభుత్వాన్ని కోరారు. **యర్రగొండపాలెం :** తుపాన్ కారణంగా నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో 20 వేల ఎకరాల్లో మిర్చి, కంది, పత్తి, జొన్న, మినుములు, బొప్పాయి పంటలకు నష్టం వాటిల్లినట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఉద్యాన, వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి నివేదికలు తయారు చేసి రైతులకు నష్ట పరిహారం అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో పంట నష్టాల గురించి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌తో తాను మాట్లాడినట్లు తెలిపారు.

**పంటల పరిశీలన**

మండలపరిధిలోని బోయలపల్లి, గురిజేపల్లి గ్రామాల్లో వర్షంతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖాధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఆదిరెడ్డి ఎఒ పెద్ద వెంకటేశ్వర్లు, ఉద్యానవన, వ్యవసాయ శాఖసిబ్బంది, పాల్గొన్నారు. **మార్కాపురం :** తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. మార్కాపురం, కొనకనమిట్ల మండలాల్లోని దెబ్బతిన్న పంటలను కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మార్కాపురం మండలంలోని బొడపాడు గ్రామంలో కల్లాల్లో తడిసిపోయిన మిరపకాయలను కందుల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జవ్వాజి రామాంజులరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, టిడిపి యూత్ మండల అధ్యక్షుడు బొగ్గు శేఖరరెడ్డి, టిడిపి నాయకుడు సయ్యద్ గఫార్ తదితరులు ఉన్నారు. **కనిగిరి :** తుపాన్ కారణంగా పంటల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లితిప్పారెడ్డి కోరారు. మండల పరిధిలోని మండలంలోని చాకిరాల, మాచవరం, కలగట్ల,బల్లిపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న పొగాకు, శనగ, మినుము, వరి,బొబర్లు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాలను అంచనాలు తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేసి రైతుకులు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాలపాటి శ్రీను, లింగాల పోతులూరి, కుందురు వెంకటేశ్వర్లు, ఇంటిపెంట పిచ్చయ్య, పోతిరెడ్డి శ్రీను, కేసరి పద్మ పాల్గొన్నారు. **పిసి.పల్లి :** తుపాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వడ్డెంపూడి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెదఅలవలపాడు, వడ్డెపాలెం, వెంగళా పురం గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలనే పిసిపల్లిలో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి దెబ్బతిన్న పంటలను అంచనా వేసి నివేదికలు ఉన్నతాధికారులు పంపి రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**పంటలు పరిశీలన**

తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను ఎఒ జి.వెంకటస్వామి, వ్యవసాయ శాఖ గ్రామ సహాయకులు సాయిప్రియ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహాల మండలి అధ్యక్షుడు ఏరువ నరసింహం, మాజీ సర్పంచుల సంఘం నాయకులు కేలం సుదర్శనం పాల్గొన్నారు. **పొదిలి :** తుపాన్ పభావంతో కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఎఒ జైనులాబ్దిన్ రిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ వర్షం కారణంగా బొబ్బర్లు, మినుము, మిరప పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.


శింగరాయకొండ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మన్నేరు

## ఉధృతంగా ప్రవహిస్తున్న మన్నేరు

**శింగరాయకొండ :** తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షానికి మన్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. నెల్లూరు జిల్లా పరిధిలోని రాళ్లపాడు ప్రాజెక్టులోకి ఎగురు ప్రాంతం నుంచి నీరు ఉధృతం రావడంతో గేట్లు ఎత్తి వేశారు. ఆ నీరు మన్నేరులోకి చేరడంతో ఉధతంగా ప్రవహిస్తుంది. ముందస్తు సమాచారంతో మండల పరిధిలోని, శానంపూడి, పటికనేటివారిపాలెం గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. మండలంలోని చెరువులు నిండాయి. సోమరాజుపల్లి పంచాయతీలోని చెరువులు నిండి అలుగులు పారుతున్నాయి.


అట్లేవాగు చప్టాపై ప్రవహిస్తున్న నీరు

## పొంగి పొర్లుతున్న వాగులు

**కొండపి :** తుపాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు , వంకలు పొంగిపొర్ల తున్నాయి. మండల పరిధిలోని అనకర్లపూడి వద్ద మూసి నదిపై ఉన్న వంతెనపై 5 అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తోంది. కొండపి –అనకర్లపూడి మధ్య ఉన్న అట్లేరు వాగు కూడా ప్రవహిస్తున్నది. చోడవరం వద్ద ఉన్న చప్టా,పెరిదేపి వద్ద ఉన్న వాగు వద్ద రహదారిపై నీరు ప్రవహిస్తున్నది. పొదిలి రోడ్డులో తాటాకులపాలెం –చినకండ్లగుంట మధ్య ఉన్న కొయ్యలవాగులో నీరు ఉధృత్తంగా ప్రవహిస్తున్నది. కొండపి నుంచి మద్దులూరు మీదుగా ఒంగోలు వైపుకు రాకపోకలు నిలిచిపోయాయి. కొండపి నుంచి పొదిలి మార్గంలో రాకపోకలు నిలిచి పోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి-పిసి.పల్లి**


మారెళ్ల నరసింహాచారి

విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మారెళ్ల నరసింహాచారి, ప్రధాన కార్యదర్శిగా అమ్మనబ్రోలు శివరామా చారి, కోశాధికారిగా కొత్తపల్లి గురువులు, గౌరవా ధ్యక్షుడిగా బసవాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొత్తపల్లి నాగరాజు, నాగబ్రహ్మాచారి, పోతులూరయ్య, ఏలూరి శ్రీనివాసచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి, జరుగుమల్లి మండల నాయకులు నూతలపాటి పోతులూరాచారి, పిసిపల్లి మండల మాజీ కన్వీనర్ సుందరాచారి తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారం అందజేత

**శింగరాయకొండ :** తుపాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు గత ఐదు రోజులుగా ఇంటి నుంచి బయటికి రాలేని స్థితిలో ఉన్న ప్రజలకు శింగరాయకొండకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు సాయి, తమ మిత్రబందం సహకారంతో న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలో తాతయ్య కాలనీ, గిరిజన వాసులకు అల్పాహారం పంపిణీ చేశారు.


మార్కాపురంలో మిర్చిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల


జరుగుమల్లిలో పొగాకు పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే స్వామి


త్రిపురాంతకంలో వరి ఓదెలను పరిశీలిస్తున్న ఎరిక్షన్‌బాబు

## పేద మహిళ అంత్యక్రియలకు సాయం

**ప్రజాశక్తి - సంతనూతలపాడు రూరల్**

సంతనూతలపాడు పెద్ద బజారులోని వేమావారి వీధికి చెందిన మువ్వల రమాదేవి( 54) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందింది. దీంతో ఆమె కుమార్తె మువ్వల కమల ఒంగోలు కలెక్టర్ కార్యాలయం జరిగిన స్పందనలో పాల్గొని జాయింట్ కలెక్టర్ అభిషిక్త కిషోర్ తమ బాధను వెళ్ళబోసుకుంది. అధికారుల ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ ప్రసాద్, వెలుగు ఎపిఎం సుధాకర్ రావు మువ్వల రమాదేవి మృతదేహాన్ని పరిశీలించి అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. వెలుగు నుండి రూ.10000లు ఎపిఎం సుధాకర్ రావు అందించగా, తహశీల్దార్, ఎంపిడిఒలు తమ వ్యక్తిగతంగా రూ. 5000లు అందించారు. దాంతో మతి చెందిన మువ్వల రమాదేవి అంత్యక్రియలను అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు .

## నాగార్పమ్మ గుడికి విరాళం

**ప్రజాశక్తి-పామూరు**

తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో నాగార్పమ్మ దేవస్థానంలో సోమవారం విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. దేవస్థానానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ రూ.2,11,116లు విరాళాన్ని దారపనేని మిత్రమండలి నూతంగి నరసింహారావు బ్రదర్స్, నూతంగి లక్ష్మీనారాయణ, మిరియం సుబ్బరాయుడు, మిరియం గురవయ్య, దేవస్థాన కార్యనిర్వహక కమిటీ సభ్యులు నాగినేని రమేష్ బాబు, గడిపూటి వెంకటేశ్వరరావు, గడిపూటి తిరుపతయ్య, గడిపూటి శ్రీరాములు, నాగినేని మాలకొండయ్య, గడిపూటి మల్లికార్జున్ రావు అండ్ బ్రదర్స్, గడిపూటి మధులు దేవస్థాన కమిటీ సభ్యులకు అందజేశారు.

## బీసీ సాధికార కమిటీ కోఆర్డినేటర్‌గా రమాదేవి

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

టిడిపి బీసీ సాధికార కమిటీ సమన్వయకర్తగా తమ్మిశెట్టి రమాదేవిని నియమించారు. ఈ మేరకు మాజీ మంత్రి, బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త, కొల్లు రవీంద్ర నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి రమాదేవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావుకి కతజ్ఞతలు తెలియజేశారు.



శివారుకాలనీలలో పర్యటిస్తున్న కమిషనర్

## ఒంగోలులో కమిషనర్ విస్తృత పర్యటన

**ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్**

మాండూస్ తుఫాన్ కారణంగా ఒంగోలు నగరంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు సోమవారం నగరంలో విస్తృతంగా పర్యటించారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పోతురాజుకాలువ పరిసర ప్రాంతాలలో రోడ్డు మీద నీరు నిల్వలేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలందించారు. శివారు కాలనీలలో పర్యటించి ప్రజల ఇబ్బందులు అడిగితెలుసుకున్నారు. తుఫాన్ కారణంగా ఎప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కార్పొరేషన్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

**మెరుగైన బడ్జెట్‌ను రూపొందించాలి**

రానున్న 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఒంగోలు కార్పొరేషన్ బడ్జెట్‌ను మెరుగ్గా రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు సిబ్బందికి సూచించారు. అకౌంట్స్ విభాగం అధికారులు, అన్నీ విభాగాల ప్రధాన అధికారులతో సోమవారం ఆయన తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి నూతన బడ్జెట్‌కు రూపకల్పన చేయాలని సూచించారు.సమావేశంలో కార్పొరేషన్ ఇంజినీర్ కె మాల్యాద్రి, అసిస్టెంట్ సిటి ప్లానర్ కె వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్ సాంబశివరావు, అకౌంట్స్ ఆఫీసర్ మౌలాలి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో గురువు స్థానం మరువలేనిది

**జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ**

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

సమాజంలో గురువు స్థానం మరువలేనిదని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. సోమవారం స్థానిక కాపు కల్యాణమండలంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ప్రకాశంజిల్లా శాఖ ఆధ్వర్యంలో 95వ విజయోత్సవ వేడుకలు విద్యాసదస్సును నిర్వహించారు. ఈసదస్సుకు జడ్‌పి చైర్‌పర్సన్ వెంకాయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బొమ్మల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జడ్‌పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.సిఎంగా జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చి, నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. నాడు - నేడు ద్వారా రాష్ట్రంలో 44,512, జిల్లాలో 17,715 పాఠశాలలు అభివద్ధి చెందాయన్నారు. అవసరమైతే జడ్‌పి నిధుల ద్వారా పాఠశాలల అభివద్ధికి సహకారం అందిస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి విజయభాస్కర్ మాట్లాడుతూ మాతభాషా పండితుడు పాఠశాలలో ప్రథముడన్నారు. తెలుగు భాషా పండితులు విద్యార్థికి భాషతో పాటు సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వం అందించినప్పుడే నిజమైన మాతృభాషా పండితులు అవు తారన్నారు. తెలుగు భాష పండితులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని కత్తి నాగలక్ష్మి నేతత్వంలో 10వ తరగతి విద్యార్థినుల కోలాట ప్రదర్శన, ఏడవ తరగతి విద్యార్థిని మోక్ష సావిత్రి భరతనాట్యం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులు, రాష్ట్ర నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర అధ్యక్షులు టి గిరిరాజ్, ఎస్ బ్రహ్మానందం ఎం పురుషోత్తమాచారి, ఎమ్మెస్ ఖాదర్, కార్యనిర్వాహక అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రఘుబాబు, కోశాధికారి ఎన్ఎస్పి శ్రీనివాస్, పండిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

# ఘనంగా బాలినేని పుట్టినరోజు వేడుకలు

**ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్**

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం నగరంలోని పలు చోట్ల ఘనంగా జరిగాయి. జిల్లా పార్టీ కార్యాలయంలో వైసిపి బిసిసెల్ జిల్లా అధ్యక్షుడు కటారి శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో బాలినేనిపేరిట వివిధ రకాల కార్యక్రమాలు వైసిపి నాయకులు చేశారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ వెలనాటి మాధవరావు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్‌బాబు (చిన్నారి), కార్పొరేటర్‌లు ఫాతిమాభీ, నీలంరాజు సరోజ, వైసిపి నాయకులు కోచూరి శేఖర్, తోటపల్లి సోమశేఖర్, బైరెడ్డి అరుణ, హజీస్ పాల్గొన్నారు.

**నాగులుప్పలపాడు :** మాజీమంత్రి, ఒంగోలు శాసనసభ్యుడు బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఎంపిపి నలమలపు అంజమ్మ ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు ఎంపిపి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు తొలుత బారీకేక్‌ను నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి దంపతులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కంచర్ల సుదాకర్ ,ఎంపిటిసిలు అనురాధ పొద పవన్ ,సర్పంచ్ జి అశోక్ , శ్రీను,పవన్ కుమార్ రెడ్డి, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సాంబయ్య,గోపిరెడ్డి,కొండలు పాల్గొన్నారు.

**సంతనూతలపాడు రూరల్ :** మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక సచివాలయం 1 దగ్గర సోమవారం ఘనంగా నిర్వహించారు .వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి బి విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ స్థానిక సర్పంచి దర్శి నాగమణి, సొసైటీ చైర్‌పర్సన్ దుంపా యలమందరెడ్డి కార్పొరేటర్ తేళ్ళ చంద్రశేఖర్, కోమ ఆప్షన్ సభ్యుడు షేక్ రహంతుల్లా పాల్గొన్నారు. **కొండపి :** ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైసిపి మండల కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గిద్దలూరు రూరల్ :** మాజీ మంత్రి ,ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గిద్దలూరు వైసిపి నాయకుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, రంగారెడ్డి, బాషా, వేమారెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.



వైసిపి ఒంగోలు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## మిర్చి రైతులకు పరిహారం ఇవ్వండి : కందుల

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్**

మాండూస్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా మిరప పంట సాగుచేసిన రైతులకు పెద్ద ఎత్తున నష్ట వాట్లిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం ప్రకటించాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని బోడపాడు గ్రామంలో కల్లాల్లో తడిచిపోయిన మిరపకాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో సాగులో ఉన్న పైర్లు త్రీవంగా దెబ్బతిన్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి దెబ్బతిన్న పంటలను సంబంధించిన నివేదికల ఆధారంగా రైతులకు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోలమారి నాసర్‌రెడ్డి, జవ్వాజి రామాంజులరెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, సయ్యద్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ మెస్ ఛార్జీలు పెంచాలి

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

సంక్షేమ వసతి గహాల్లో అర్థాకలితో అలమటిస్తున్న ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థులకు తక్షణమే మెస్ చార్జీలను పెంచాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులతో కలిసి ఒంగోలులోని లాయర్ పేట సాయిబాబా గుడి సెంటర్‌లో సోమవారం జరిగిన నిరసనలో రాజశేఖర్ మాట్లాడుతూ 2018 లో పెంచిన మెస్ చార్జీలనే ఇప్పటికీ అమలు చేస్తున్నారన్నారు. ఓ విద్యార్థికి ఒక పూటకి రూ.14లతో పౌష్టికాహారం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వ వలసిన కాస్మోటిక్స్ చార్జీలను సంవత్సర కాలం నుంచి ఇవ్వక పోవటం దుర్మార్గమన్నారు. కార్యయ క్రమంలో పిడియస్‌యు జిల్లా కార్యదర్శి జే. వెంకటేష్, నగర అధ్యక్షుడు పి.రామకష్ణ, రాష్ట్ర నాయకులు రమేష్, నాయకులు వేంకటాద్రి,నారాయణ పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందించాలి

**ప్రజాశక్తి - నాగులుప్పలపాడు**

మాండూస్ తుఫాన్ ప్రభావంతో కురిసిన అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి జె జయంతిబాబు కౌలురైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో దెబ్బతిన్న పంటలను రైతు, కౌలురైతు సంఘాల నాయకులు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రైతుసంఘాల నాయకులు మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్, రబీ సంబంధించి మిర్చి, శనగ, పొగాకు తదితర పంటలు సాగుచేశారని కోట్లాది రూపాయలు రైతాంగం పెట్టుబడి పెట్టారన్నారు .ఈనేపథ్యంలో నష్ట పోయిన ప్రతిరైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో రైతు నాయకులు ప్రవీణ్ గాదె నాగేశ్వరావు ఉద్యానవనశాఖాధికారి ప్రత్యూష పాల్గొన్నారు.

## ఐకమత్యంతో ముందుకు సాగాలి

**ప్రజాశక్తి-టంగుటూరు**

గ్రామంలో చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ గ్రామస్తులు ఐక్యమత్యంగా ముందుకు సాగాలని కొండపి శాసనసభ్యుడు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సోమవారం దళిత కాలనీలో దామచర్ల కష్ణారావు సహకారంతో ఏర్పాటు చేసిన బొడ్డు రాయి, విగ్రహాల ప్రతిష్ట, పూజా కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. అనంతరం గ్రామ నాయకులు కొమ్మినేని శ్రీనివాస ప్రసాద్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి మేళ, తాళాలతో ఘన స్వాగతం పలికారు. బొడ్డు రాయి ప్రతిష్టకు హాజరైన గ్రామస్తులకు దామచర్ల సత్య సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తల్లపనేని రవికుమార్, ఉప సర్పంచ్ డాలు వెంకట్రావు, గ్రామ నాయకులు పాతూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 14న 'కందుల' జయంతోత్సవాలు

**ప్రజాశక్తి-మార్కాపురం**



కందుల గౌతమ్‌రెడ్డి

ఈనెల 14న మాజీ శాసన సభ్యుడు, స్వర్గీయ కందుల నాగార్జునరెడ్డి 75వ జయంతి సందర్భంగా వజ్రోత్సవాలను బేస్తవారిపేటలో నిర్వహించనున్నట్లు కందుల ఓబులరెడ్డి హాస్పటల్ అధినేత డాక్టర్ కందుల గౌతమ్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న బేస్తవారి పేటలోని దర్గాసాయి కొండపై కందుల నాగార్జునరెడ్డి జయంతి వేడుకలు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయన్నారు.అందరికీ రుచికరమైన భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు.

## వెబ్‌సైట్‌లో మెరిట్ లిస్ట్

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

జిల్లా వైద్యారోగ్య శాఖలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న పారా మెడికల్ పోస్టులకు సంబంధించిన ఫైనల్ మెరిట్ లిస్టును జిల్లా వెబ్‌సైట్‌లో ఉంచినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. ఫార్మసిస్ట్ పోస్టుకు సంబంధించిన అర్హతను నోటిఫికేషన్ గైడ్ లైన్స్ ప్రకారమే డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ వారిని మాత్రమే పరిగణించామని, ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని ఆమె కోరారు.

## కుంగ్‌ఫూలో బంగారు పతకాలు

**ప్రజాశక్తి-చీమకుర్తి**

చిలకలూరిపేటలో జరిగిన జాతీయ స్థాయి కుంగ్‌ఫూ పోటీలలో చీమకుర్తి విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. స్థానిక శివం పౌండేషన్ ఆధ్వర్యంలో కరాటే మాష్టర్ దొంతుసుధాకర్ పర్యవేక్షణలో విద్యార్థులు శిక్షణ పొందారు. ఈ సంధర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వి ఆంజనేయులు పతకాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు.

## డ్రగ్స్‌ను అరికట్టాలని సిఐకి వినతి

**ప్రజాశక్తి-ఒంగోలు క్రైం**

డ్రగ్స్ రవాణాను అరికట్టాలని తెలుగు యువత ఆధ్వర్యంలో ఒంగోలు రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిఐకి సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత ఒంగోలు అసెంబ్లీ అధ్యక్షుడు శివప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పూసపాటి జాలిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలు వేగంగా పరిష్కరించాలి

## ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారథి

ప్రజాశక్తి-రేపల్లె

స్పందన అర్జీలు వేగంగా పరిష్కరించాలని ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారథి తెలిపారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారథి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ స్పందన కార్యక్రమంలో నాలుగు అర్జీలు వచ్చినట్లు ఆర్‌డిఒ తెలిపారు. అందులో వాల్యూయేషన్ సర్టిఫికెట్ మంజూరు కోసం, కిడ్నీ పెన్షన్ కోసం, పంచాయతీ రోడ్డు ఆక్రమణలు తొలగించాలని, శ్మశానికి స్థలం కేటాయింపు కోసం ఒక్కొక్క అర్జీ చొప్పున వచ్చినట్లు ఆయన తెలిపారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన విచారణ జరిపి పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పందన కార్యక్రమం రేపల్లె, వేమూరు నియోజకవర్గ ప్రజలు ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



స్పందనలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

# అభివృద్ధికి ప్రణాళికలు ముఖ్యం : ఎంపిడిఒ

ప్రజాశక్తి-పంగులూరు

గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే పక్కా ప్రణాళికలు అవసరమని, ప్రణాళిక ద్వారా పనిచేస్తే అభివృద్ధి సులభం అవుతుందని ఎంపిడిఒ ఎంవి రమణమూర్తి అన్నారు. పంగులూరులోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జరిగిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసాను ప్రతి రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా రాని 750 మంది రైతులను గుర్తించి, వారికి ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. జనవరి నెలలో వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయనున్నట్లు సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలో 2,900 మందికి ఖరీఫ్, రబీ సీజన్‌లో వివిధ పంటలకు సంబంధించి ఈ క్రాప్ చేసినట్లు చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం వారం రోజులపాటు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయని వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి

## గంజాయి, గుట్కాలను అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-పామూరు

మండలంలో గంజాయి, గుట్కా, పాన్‌పరాగ్‌లు విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని పోలీస్‌స్టేషన్‌లో రైటర్ శ్రీనివాసరావు టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తడికమళ్ల సుబ్బారావు అధికారులతో మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి మారకద్రవ్యాలు వస్తున్నాయని వాటి వలన యువత చెడిపోతున్నారని ఆయన తెలిపారు. పామూరు పట్టణంలో కొందరు యద్దేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారని వాటిని వెంటనే అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజారహంతుల్లా, పాలపర్తి వెంకటేశ్వర్లు, మన్నం రమణయ్య, డోల శేషు, దౌలూరి కాజారహంతుల్లా, నాయబా, మాల్యాద్రి, రసూల్, రఫీ, మాలకొండయ్య, చంటి, హజరత్, ఎం. రమణయ్యలు పాల్గొన్నారు.

## నీట మునిగిన ప్రభుత్వ కార్యాలయాలు

ప్రజాశక్తి-పామూరు

పట్టణంలోని సిఎస్‌పురం రోడ్‌లో డిపిపాలెం వద్ద ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న గుంటలను అన్యాక్రాంతం తమైనందున వర్షపు నీరు ఎటూ పోయే మార్గం లేక కార్యాలయాలలోకి చేరినవి. ప్రభుత్వ కార్యాలయాల నుండి నీరు ప్రవహించడంతో అధికారులకు విధులు నిర్వహించడానికి ఆటంకంగా మారినది. భవిష్యత్‌లో ఆక్రమణలను తొలగించి కార్యాలయాల చుట్టూ కాలువలునిర్మించాలని 12వ వార్డు మెంబరు షేక్ రఫీ, డిపిపాలెం ప్రజలు తెలిపారు



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## మహాసభను జయప్రదం చేయండి: సిఐటియు

ప్రజాశక్తి-చీరాల

ఈ నెల 16, 17 తేదీల్లో సిఐటియు బాపట్ల జిల్లా ప్రథమ మహాసభలు చీరాలలో జరగనున్నాయి. వాటిని విజయవంతం చేయాలని సిఐటియు చీరాల పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. సోమవారం పేరాల సిఐటియు కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది. సిఐటియు అధ్యక్షుడు ఎన్‌బాబూరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా ఏర్పడిన బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ జరుపుకుంటు న్నట్లు తెలిపారు. 16వ తేదీ బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, శ్రామిక మహిళ రాష్ట్ర నాయకురాలు కే సుబ్బారావమ్మ తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ఇ రేఖ ఎలిజబెత్, వెంకటేశ్వరమ్మ యూనీస్, వెంకటేశ్వర్లు, ఐవి ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీరామ అజయ్ కుమార్‌కి ఘన సత్కారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం (ఎపివిడబ్ల్యుఎస్ఇఎ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీరామ అజయ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. తాడేపల్లిలోని సంఘ రాష్ట్రకార్యాలయంలో ఆదివారం శ్రీరామ అజయ్‌ను రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్. కష్ణ కుమార్ అధ్యక్షతన వహించి మాట్లాడుతూ శ్రీరామ అజయ్ కుమార్ జిల్లా నుండి రాష్ట్రస్థాయికి వెళ్లడంఎంతో ఆనందకరంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో ఏపిజిఇఎ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి.చెన్నయ్య , ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సి రెడ్డి, సంయుక్త కార్యదర్శి రహంతుల్లా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ ఏ.నిస్సి, జనరల్ సెక్రటరీ జి.లక్ష్మణ్, కమిటీ సభ్యులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వినూత్న పద్ధతిలో నిరసన

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

ఓటు వేసి గెలిపించిన గ్రామస్తులకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోతున్నామని, 14,15 ఆర్థిక సంఘ నిధులు ప్రభుత్వం తమ ఖాతాలో జమ చేసుకుందని అందుకు గాను పంచాయతీకి నిధులు సమకూర్చాలని మండలంలోని ఒమ్మెవరం గ్రామసర్పంచి పాలపర్తి బాలకోటి భిక్షాటన చేసి వినూత్న రీతిలో ప్రభుత్వంపై నిరసన తెలిపారు.

## నేడు వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. కావున మండలంలో ఉన్న అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల, మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలల నుంచి కనీసం ఐదు రకాల సైన్స్ ప్రదర్శనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులకు భోజన వసతి కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-చినగంజాం

చినగంజాం మండలం ములగనివారిపాలెం గ్రామంలో ఆర్మీ జవాన్ అక్కల సూర్య ప్రకాష్‌రెడ్డి జ్ఞాపకార్థం సోమవారం ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్‌ను పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు ప్రారంభించారు. దీనిలో భాగంగా విశాఖపట్నం మరియు కృష్ణా జిల్లా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ నిర్వాహకులు, క్రీడాకారులు స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం భద్రావతీ సమేత భావనా ఋషి స్వామి ఆలయంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా రాచాబత్తుని వెంకట కాశేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా జీవీ నాగేశ్వరరావు, కోశాధికారిగా సాధు వెంకట సుబ్బారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మాచర్ల వెంకటేశ్వ రరావు, గుద్దంటి రాంబాబు, తాడిపర్తి సుధాకరరావు, బట్టు వెంకటేశ్వరరావు, అడిగోపుల వరప్రసాద్, జొన్నాదుల నాగరాజు, పొలిశెట్టి శ్రీనివాసరావు, మురుగుడు మాధవరావు, సంఘీయులు పాల్గొన్నారు.

## సబ్‌జైలులో పరిశీలన

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె సబ్ జైలును రాష్ట్ర జైలు శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం వరప్రసాద్ సోమవారం వార్షిక తనిఖీలలో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఖైదీలు ఉన్న గదులను సందర్శించి నేరస్తులతో మాట్లాడారు. జైలు ప్రాంగణంలో నాటిన మొక్కలను చూసి జైలు సిబ్బందిని అభినందించారు. ఖైదీలకు అందిస్తున్న భోజనం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె సబ్ జైల్ అధికారి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో జ్ఞాపకశక్తి పెంపు

ప్రజాశక్తి-చీరాల

పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞాపక శక్తి పెరుగుతుందని, విద్యార్థులలో ఆలోచన శక్తి పెరిగేందుకు తల్లిదండ్రులు పుస్తక పఠనం అలవాటు చేయాలని గ్రంథ పాలకురాలు డి ధనమ్మ అన్నారు. సోమవారం బుర్లవారిపాలెం పంచాయతీలో ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో బుక్ డిపాజిట్ సెంటర్ ఏర్పాటు చేశారు. సెంటరును ప్రైమరీ స్కూలు హెచ్‌ఎం కాశం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోళ్ల రిబ్కా, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌దే..

ప్రజాశక్తి-వేటపాలెం

అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని, వేటపాలెం-3 సచివాలయం పరిధిలో జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం ఇంటింటికీ తిరిగి సంక్షేమపథకాలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎంవీఎస్ శర్మ, ఏపిఎం బూదాటి శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ సెక్రెటరీ హరి బాబు, అందె కృష్ణ, జిడుగు మస్తాను, షకీల్, షమీమ్, మున్నంగి అరుణ్ కుమార్ (మాజీ సర్పంచి), పృథ్వీ చంద్ర మోహన్, ఖాదర్, మ్యాచెన్, అందె రాజేష్, అందె శ్రీను, చుండూరి మనోజ్, కరణం మురళి, ఖాజీ, పిట్టు హనుమంతరావు, బొడ్డు సుబ్బారావు, కట్ట గంగయ్య, మాజీ సర్పంచ్, చల్ల జనార్ధన్, జమ్మి ప్రసాద్ రెడ్డి, ఛైర్మన్ కాపూరి రమణారెడ్డి, ఛైర్మన్ పలపోలు శ్రీనివాసరావు, కందేటి రమణమ్మ, సర్పంచ్ జంగిలి రాముడు, ఆవుల అశోక్, రొండా భరత్, మంత్రు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే

ప్రజాశక్తి-నగరం

మానవ హక్కుల సంరక్షణ, అమలు బాధ్యత ప్రభుత్వాలదే అని సిఫార్డు స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్, స్టేట్ లెవెల్ సర్టిఫైడ్ ఏ గ్రేడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్ అడుసుమల్లి ప్రభాకరరావు అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నగరం ఎస్టీ కాలనీలో మానవ హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని జరిగిన చైతన్య సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్షను ఎదుర్కోవడానికి, బానిసత్వం నుంచి విముక్తి పొందే హక్కు అందరికీ ఉందని పేర్కొన్నారు. చట్టం ముందు గుర్తింపు పొందేందుకు ప్రతి మానవునికి హక్కు ఉందన్నారు. ఈ మానవ హక్కుల గురించి అందరికీ అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్లు బేతపూడి నాగేంద్రరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

ప్రజాశక్తి-చీరాల

రాబోయే ఎన్నికలలో నియోజకవర్గ అభ్యర్థులను కలిసికట్టుగా గెలిపించుకునేందుకు కృషి చేయాలని చీరాల మున్సిపల్ ఛైర్మన్, వైసిపి వినుకొండ నియోజకవర్గ పరిశీలకుడు జంజనం శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీ విషయాలను ఆ ప్రాంత ముఖ్య నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ వైసిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుని సిఎంకి బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఆయన వెంట 30వ వార్డు కౌన్సిలర్ కంపా అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు గోలి గిరి కుమార్ పలువురు ఉన్నారు.

## పని భారం తగ్గించాలని విఆర్‌ఒల వినతి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

తమ పని భారాన్ని తగ్గించాలని, అదనపు విధులను తగ్గించాలని చెరుకుపల్లి మండల విఆర్‌ఒలు సోమవారం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. భూముల రీ సర్వేతోపాటు, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన విధులు, వంద రోజుల్లో రీసర్వే పూర్తి చేయాలని ఒత్తిడి చేయడం తమకు ఇబ్బందిగా మారిందని వారు తహశీల్దారు టీ ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే పని భారంతో ఒత్తిడికి గురవుతున్న తమకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు సంబంధించి కస్టోడియల్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించమనడం, రీ సర్వే వంద రోజుల్లో పూర్తి చేయాలని విధించిన నిబంధనను తొలగించాలని వారు కోరారు. కార్యక్రమంలో వీఆర్వోలు నాగరాజు, రమేష్, శ్రావణ్, స్వాతి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాండూస్ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మాండూస్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన కోత కోసి ఆరబెట్టిన ధాన్యమంతా రాష్ట్ర వ్యాప్తంగా తడిసిపోయిందని, వరినాట్లు నీట మునిగాయన్నారు. ప్రకాశం జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు పంపి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని నష్టపరిహారం అంచనా వేసి తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పంటలను పరిశీలించిన ఏవో

ప్రజాశక్తి - దొనకొండ:

మండలంలోని పోలేపల్లి, చందవరం, దేశిరెడ్డిపల్లి, బట్టేపాడు, లక్ష్మీపురం గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి, మినుము, బొబ్బర్లు, కంది పంటలను వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ సోమవారం సందర్శించారు. మాండూస్ తుఫాన్ ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. వరి పైరులో నిల్వ ఉన్న నీటిని వెంటనే గట్టు తెంచి బయటకు తోడుకోవాలని, పడిపోయిన మొక్కల గంటలను రెండు మూడింటిని కలిపి నిలబెట్టి కట్టుకోవాలంటూ సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని

# ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..

- రైతులను ఆదుకుంటాం..
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

రైతులను ఆదుకోవడానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు కొల్లూరు మండలం, రావికంపాడు గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను మంత్రితో పాటు కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు సోమవారం పరిశీలించారు. నీట మునిగిన ధాన్యం ఓదెలను పరిశీలించి.. రైతులతో మాట్లాడారు. న్యాయబద్ధంగా పంటల నష్టం అంచనాలను నమోదు చేస్తామన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వమే మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. గడిచిన మూడు రోజులలో బాపట్ల జిల్లాలోని పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. ముఖ్యంగా వరి పంటలు సాగుచేసిన రైతులే ఎక్కువగా నష్టపోయారని చెప్పారు. అకాల వర్షంతో కోతకు వచ్చిన పంటలు నేలకొరిగాయన్నారు. పంట కోత కోసిన తర్వాత ధాన్యం తడిసి రైతులకు అపార నష్టాన్ని కలిగించిందన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని తెలుసుకోవడానికి కలెక్టర్‌తో పాటు క్షేత్ర పరిశీలన చేస్తున్నామని వివరించారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేస్తోందని హామీ ఇచ్చారు. తొందరపడి దళారీలకు ధాన్యాన్ని అమ్ముకొని నష్టపోవద్దన్నారు. కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఉండాలని చెప్పారు. రైతులకు మద్దతు ధర కల్పించేలా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చిన తక్షణమే అధికారులు దష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు, ఆర్డిఓ పార్థసారథి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# 'స్పందన' అర్జీలు సహేతుకంగా పరిష్కరించండి

**అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం**



స్పందనలో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ దినేష్‌కుమార్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

స్పందన అర్జీలను సహేతుకంగా పరిష్కరించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్, స్పందన కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆయన ఆర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

**డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన**

తొలుత నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

- కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామం నుంచి ఎన్.చంద్రపాల్ ఫోన్ చేసి మాండూస్ తుఫాన్‌తో జొన్న, వరి పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయామని కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా ఈ తుఫాన్‌తో నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అం దేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.
- సంతమాతలపాడు మండలం రుద్రవరం గ్రామం నుండి బి.రామాంజనేయులు ఫోన్ చేసి.. సర్వే నెం.96-1 లోని తమ భూమిని అధికారులు ఆన్‌లైన్ చేయడం లేదని కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.
- ఒంగోలు నుంచి ఎంఎస్. ప్రశాంతి ఫోన్ చేసి రైతు బజార్‌లో కూరగాయలను అధిక రేట్లకు అమ్ముతున్నారని, బోర్డుపై రేట్లను నమోదు చేయడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
- కనిగిరి మండలం, పునుగోడు గ్రామం నుంచి ఎం.సుబ్బారెడ్డి ఫోన్ చేసి తమకు కుళాయి కనెక్షన్ ఏర్పాటుచేయాలని కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, డిఆర్ఓ వి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సరళా వందనం, ఉమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో కేంద్ర విద్యాసంస్థలపై 'మాగుంట' ప్రశ్న

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

గడిచిన 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని కేంద్ర విద్యాసంస్థలు స్థాపించబడ్డాయని, వాటిలో ఏర్పాటైన కోర్సులు, మంజూరు చేసిన నిధులపై ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయక మంత్రి డాక్టర్ సుభాస్ సర్కార్ సమాధానమిస్తూ వివిధ యూనివర్శిటీలలో పలు కోర్సుల్లో పట్టభద్రులైన విద్యార్థుల సంఖ్యను వెల్లడించారు.

# రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి

**సిపిఎం బాపట్ల కార్యదర్శి సిహెచ్ గంగయ్య**



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి-కొల్లూరు**

మాండూస్ తుపాన్ కారణంగా కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కొల్లూరు మండలంలోని మాగాణి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని ఈ క్రాప్ మరియు ఇతర నిబంధనలతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలన్నారు. నష్టపోయిన పంటను ఎన్యూమరేషన్ చేసి బీమా వర్తింపజేయాలని, రెండో పంటకు విత్తనాలను రాయితీపై ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు టి.కష్ణమోహన్, మండల కార్యదర్శి తోడేటి సురేష్, మండల కమిటీ సభ్యులు పంతగాని నాగమలేశ్వరావు, రైతులు రామారావు, ఏసు, నారాయణ, సుదర్శన్, యస్ నాంచారయ్య పాల్గొన్నారు.

### ఒంగోలు 'కిమ్స్'లో..

# విజయవంతంగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్

- తల్లి కిడ్నీని కుమారుడికి అమర్చిన వైద్యులు
- ప్రకాశం జిల్లాలో తొలిసారి నిర్వహణ





వివరాలు వెల్లడిస్తున్న కిమ్స్ వైద్యులు

**ప్రజాశక్తి-ఒంగోలు**

మెట్రో నగరానికే పరిమితమైన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ప్రకాశం జిల్లాలో తొలిసారిగా ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.శ్రీహరిరెడ్డి వివరాలు వెల్లడించారు. బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, బత్తులవారిపాలెంకు చెందిన 19 ఏళ్ల బత్తుల అమర్‌నాథ్‌కు మూత్రపిండాలు పాడవడంతో అతనికి గత ఆరు నెలలుగా రక్తశుద్ధి ప్రక్రియ కిమ్స్ హాస్పిటల్‌లో జరుగుతోంది. అతనికి ట్రీట్‌మెంట్ చేస్తున్న నెఫ్రాలజిస్ట్ డాక్టర్ టి.వెంకటరమణారెడ్డి అమర్‌నాథ్ తల్లిదండ్రులతో మాట్లాడారు. అమర్‌నాథ్ వయస్సు చిన్నది అవ్వడం వల్ల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేస్తే బాగుంటుందని, ఇది పూర్తిగా వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చేయవచ్చని తెలియజేశారు. అతని కుటుంబసభ్యులలో ఎవరైనా కిడ్నీ డొనేట్ చేస్తే బాగుంటుందని చెప్పగా అమర్‌నాథ్ తల్లి బి.పద్మావతి తానే కిడ్నీ ఇవ్వడానికి ముందుకొచ్చింది. పద్మావతికి వైద్యులు అన్ని రకాల వైద్యపరీక్షలు చేశారు. సెప్టెంబర్ 25న కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని నిర్ణయించారు. కిమ్స్ హాస్పటల్ ట్రాన్స్‌ప్లాంట్ డాక్టర్ల బృందం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.శ్రీహరి రెడ్డితో చర్చించి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని నిర్ణయించారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ నిపుణులు డాక్టర్ జి.రమేష్‌బాబు, డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ ప్రశాంత్, ప్రముఖ కిడ్నీ వైద్యనిపుణులు డాక్టర్ టి.వెంకటరమణారెడ్డి, ఎనస్థీషియాలజీ డాక్టర్ యం.రామకృష్ణ వైద్య బృందం గత నెల 25న ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. పేషెంట్‌ను ప్రత్యేకమైన ఐసోలేషన్ వార్డులో ఉంచి.. 24 గంటలూ డాక్టర్ల బృందం పర్యవేక్షించారు. ఐసోలేషన్ టీమ్ డాక్టర్ వేద వ్యాస్, డాక్టర్ వంశీ, డాక్టర్ సంతోష్ నర్సింగ్ సిబ్బంది, హౌస్ కీపింగ్ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా పేషెంట్‌ను సంరక్షించారు. గత 15 రోజులుగా పేషెంట్‌కు ఎటువంటి ఆరోగ్య సమస్యలు గానీ, డయాలసిస్ చేయవలసిన అవసరం గానీ రాలేదని డాక్టర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.శ్రీహరిరెడ్డి డాక్టర్ల బృందానికి అభినందనలు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.శ్రీహరిరెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.అంకిరెడ్డికి, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్‌కు అమర్‌నాథ్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శాశ్వత భూహక్కు పత్రాలు అందజేత



భూహక్కు పత్రాలు అందజేస్తున్న మంత్రి సురేష్

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

పెద్దారవీడు మండల రైతులకు వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష కార్యక్రమంలో భాగంగా భూ హక్కు పత్రాలను మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సోమవారం పంపిణీ చేశారు. యర్రగొండపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దశాబ్ధాలుగా అపరిష్కృతంగా ఉన్న రైతుల భూ సమస్యలు పరిష్కరించి భవిష్యతులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత భూ హక్కు కల్పించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ఎక్కువగా భూ సమస్యలు పరిష్కరించాలని రైతులు విన్నవించారన్నారు. వారి సమస్యలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో అన్నదాతలకు భూ సమస్యలు లేకుండా చేయాలనే సంకల్పంతో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు కూడా భూములకు సంబంధించి ఖచ్చితమైన సర్వేను చేపట్టేందుకు సాహసించలేదన్నారు. రాష్ట్రంలో ప్రతి రైతుకు చెందిన భూమికి డ్రోన్ ఫ్లై, ఓఆర్ఐ ఇమేజ్, అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా అత్యాధునిక టెక్నాలజీతో సర్వే చేసి ఖచ్చితమైన సర్వే హద్దులతో భూ రికార్డులు తయారు చేసి డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు శాశ్వత భూ హక్కు పత్రాలను అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యతులో ఎవరూ ఏ హద్దునూ చెరపలేని విధంగా నూతన గ్రామ మ్యాప్‌ను తయారు చేసి అత్యాధునిక టెక్నాలజీతో పక్కాగా సర్వేను చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో రైతుకు ఎంతో ప్రయోజనం చేకూరనుందన్నారు. కార్యక్రమంలో పెద్దారవీడు జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, వైసిపి నాయకులు ఐవి సుబ్బారావు, పోలిరెడ్డి పాల్గొన్నారు.